మొలుచు వఱకును బ్రతి మూఁడవదినమునను నీరుకట్టుచునే యుండవలెను. మొక్కలు మొలచినతఱువాత దినమువిడచి దినము నీరుకట్టుచుండవలెను. వర్షములేనియెడల బైప్రకారముగా నీరుకట్టుట యావశ్యకము. తొమ్మిదంగుళములయెత్తువఱకు మొక్క పెఱిగినతఱువాత దానినూడ్చవచ్చును. ఊడ్చునప్పుడు ప్రతిపాదులో నధమమెనిమిదేసి మొక్కలనయినను నాటవలెను. ఒక్కొక మొక్కచొప్పుననే నాటుపద్ధతి వరికిమంచిదిగాని గినీగడ్డికిమంచిదికాదు. పైనిచెప్పినప్రకారముగా విత్తనములను బాతిపెట్టక కొన్ని దేశములలో గినీవిత్తనమును పొలములో చల్లివేయుదురు- ఈపద్ధతిమంచిదికాదు. బొంబాయి రాజధానిలో దొరలు కొందఱుసహితము విత్తనమును జల్లివేయు పద్ధతినే యవలంబించినను నీపద్ధతి బహునష్టదాయకమైనది- చల్లివేయుట వలన విత్తనము లొక్కొకచోట నెక్కువగా బండును. ఒక్కొక్కచోట మిక్కిలి పలచనగును. నీరుకట్టుటయు కలుపుదీయుటయు గష్టమగును. చాలదినములవఱకు నీవిత్తనము మొలకెత్తదు. అందువలననిది యెట్లుమొలచునో యెక్కడమొలుచునో యెప్పుడెప్పుడేమిచేయవలెనో తెలిసికొనుట రైతునకంత సులువుగానుండదు-

**ఊడ్చుట**

పొలమును బైనిచెప్పినట్లుగా సిద్ధముచేసిన తఱువాత నొక్కొక్కగజము దూరములో నుండునట్లు బోదెలనేర్పఱిచి యీబోదెల మీద దుంపలను 2 నర యడుగులదూరములో నొక్కొక్కటి చొప్పున పాతిపెట్టవలెను- దుంపపైకాడ 5 లేక 6 అంగుళములకంటె నెక్కువ పొడుగుగా నుండగూడదు. ఎక్కువయుండెనేని గోసివేయవలెను- ఆకునూడ్చునెడల నొక్కొక్కచోట నెనిమిదేసి యాకుల నూడ్చవలెను. ఊడ్చినతఱువాత మొక్కనాటుకొనుదాక బ్రతిదినమును నీరుపెట్టుచుండవలెను- మొక్కలు చక్కగా నాటుకొన్నతఱువాత తడిలేనప్పుడొక్కొకసారి నీరుకట్టుటచాలును- సరిగా గీత (లైను) వేసికొని ఆప్రకారమే వరుసగా నడుమ నడుమ నాగలి నిఱువాలు దున్నుటకనుకూలించు నట్లూడ్చ



టమంచిది. ఇట్లుచేయుటవలన దఱవాతి పాటంత కష్టతరముగానుండదు- సులువుగా కలుపుతీయుటకు వీలుకలుగును-

కోత మొక్క నాటుకొన్న 45 దినములనాటికి మొదటికోత కాలమువచ్చును. మొక్కలు 1½ లేక 2 గజముల యెత్తుపెఱుగగానే వానిని దుంపకట్టునట్లు మొదటిలోనికి గోసివేయుచుండవలెను. ఇట్లుచేసి వెంటనే భూమి నిఱువాలు చక్కగా దుబ్బులమధ్యను దుబ్బుచెడకుండ దున్నివేయవలెను. దుబ్బులలో మొలచినకలుపును జేతితో బీకివేసి తఱువాత నీరుపెట్టవలెను. రెండేసికోతల కొక్కొక్కసారి యకరమునకు 150 మణుగులు పశువుల లేక యితర మృగముల పెంటనుగాని, చెరువుమట్టినిగాని పోయుచుండవలెను- ఇదియుండుపొలములలో నీరు ప్రవహించిపోవలెను- గాని నిలిచియుండరాదు. ఈప్రకారముగా గోయుచు నెరువువేయుచు వలసినప్పుడల్ల నీరుకట్టుచు వచ్చినయెడల దుబ్బులు లావైచక్కగా గడ్డినిచ్చును-

**వృద్ధిచేయుట.**

గినీగడ్డి దుంపలను సాధారణముగా రెండేసిసంవత్సరముల కొక్కసారి, పెకలించి ముక్కలుచేయవలెను- ఆమొక్కలలోగొన్నిటినిమాత్రమే యథాస్థానమునందుంచి తక్కినవానిని బొలమును బెంచుటకై వేరొకచోట నాటవలెను. దుబ్బును గోసి పొలమును పెంచినయెడల గడ్డి యెక్కువవచ్చును. దుబ్బును గోయకుండ నిలిపినయెడల గడ్డి తక్కువవచ్చును. మఱియు, నది బిరుసై పశువులకును గుఱ్ఱములకును నంత యారోగ్యకరమగు నాహారముకాదు.

**విత్తనము**

విత్తనముకొఱ కుద్దేశింబవడిన మొక్కలను దూరముగా నుంచవలెను- వానిగడ్డిని కోయరాదు- అప్పుడది వెన్ను వేయును- ఎప్పుడును గోయకుండ విత్తనమునకై నిలిపిపెట్టిన మొక్క వెన్నుతోనే గొండిపోవును-

గినీగడ్డి మిక్కిలి యారోగ్యకరమగు పశ్వాహారము- సమస్తజాతి పశు

పదునుగలచోటనే యుండుటచే పైమొక్క యెండకు చచ్చిపోయినను, వాన కురియగానే మొలకలు బయలుదేరుచుండును. అందువలన ల్యూసర్న్ వేసిన భూమిలో మఱియొకటివేయుటకు వీలుండదు.

**విత్తనముకట్టుట**

విత్తనముకట్టు మొక్కలు మూఁడేండ్లకులోపువై యుండవలెను. మూఁడేండ్లకంటె నధికకాలము పెరిగిన మొక్కలు విత్తనమునకు పనికిరావు. విత్తనమున కుద్దేశింపఁబడిన మొక్కలకు నప్పుడప్పుడు మాత్రమే యొకతడి యిచ్చుచుండవలెను. గడ్డికోఁతకోసిన తఱువాత మొక్కను మఱల కోయక యెదుగనిచ్చినయెడల నొకసంవత్సరము నాటికది విత్తమునవేసి చచ్చిపోవును. విత్తనమున కుపకరించుగింజలు లావుగాను, నిగనిగలాడుచును, పీలవర్ణముగలవిగను నుండవలెను.

**తెగుళ్లు.**

ల్యూసర్న్ గడ్డి కనేకములైన తెగుళ్లుకలుగును. నవంబరునెలలో విత్తనమువేయుట మంచిది. ఇతరమాసములలో వేసినయెడల నిది పురుగులవలననో ఎండవలననో తప్పక చెడుచుండును. దీనికి పురుగుపట్టునేని దానినివదల్చుటకు సామాన్యపుమందులు పనికిరావు. పురుగులు పెద్దపెద్దగములుగా చేరి మొక్కల నధివసించియుండునప్పుడు నెంతమందు చల్లినను నీకీటకసంఖ్యకు దక్కువగానే యుండును. కారట్ (carrot) అను నొకదుంపపైరును ల్యూసర్న్ చుట్టును వేసినయెడల పురుగులు చాలవఱకటుపోవును. కాని బలమైనవాన విశేషకాలమెడతెగక కురిసినయెడల పురుగులు నిశ్చయముగాచచ్చును. మంచువలన కొన్ని పురుగులు బయలుదేరి యీ గడ్డికి హానిచేయును. మిడతలును గొల్లభామలును నెండకాలములో నీ చేనును దినివేయును.

**పంట.**

ల్యూసర్న్ గడ్డిని నెండబెట్టి నిలువచేయగూడదు. మంచిచోట్లనిది యకరమునకు 70,000 పౌనులగడ్డిని నొకసంవత్సరములో నీయగలదు.



## పన్రెండవ ప్రకరణము.

## గడ్డిని పాతరవేయుక్రమము.

**పాతరలు**

ధాన్యమును బాతరవేయుట హిందూదేశములో సామాన్యాచారమై యున్నది. ధాన్యములువలెనే గడ్డినిగూడ పాతరవేయుట యింగ్లండు మొదలగు దేశములలో నాచారమైయున్నది. గడ్డినిపాతరవేయుటవలన, పశువులకు సర్వకాలములందును మంచి పచ్చనిమేతదొరకుచుండును. ఎండుగడ్డికంటె పాతరపడ్డ పచ్చనిగడ్డి పశువులకెక్కువయారోగ్యమిచ్చు నాహారము. కాని హిందూదేశ ముష్ణదేశమగుటచే సీమలోవలెనిక్కడ పాతరకు తగినన్ని యనుకూలములు లేవు. అయినను గరవుకాలమందు పశువులకు దగిన యాహారమును కూర్చియుంచుట కీపాతరలు మిగులనుపయుక్తములయినని. పాతరపడ్డ యాహారము సులభముగా జీర్ణమగును.

**అనుకూలములు**

హిందూదేశమునందు వర్షకాలములో ననేకవిధముల గడ్డిపూఁతపూచును. మనమాకాలము నందాగడ్డిని కోసివేయక వదలుచుండుటచే వర్షములు పోవుకాలమున కాగడ్డియంతయు ముదిరి, బిరుసెక్కి, అజీర్ణకరమును, పుష్టిరహితమునునై చెడిపోవుచుండును. అట్లుకాక వర్షకాలములో నీపూచిన గడ్డినంతను మనము పాతరవేయుదుమేని, ముందుకు కొంత గడ్డి నిలువచేసిన వారమగుదుము. మఱియును, నిప్పుడు కోసివేయబడినమోళ్లుమఱల నెరిగి శీతకాలమునాటికి ముదిరిచెడక నవనవలాడు పచ్చమేతనిచ్చును. ముదిరిన జొన్న మొదలగువాని కాడలను సాధారణముగా బశువులు వదలివేయును. కాని యివి పాతరపడినయెడల మృదువులై, రుచ్యములై, యారోగ్యకరములై, పశువులకు హితకరములగును. అందువలన హిందూదేశమునందును పాతరపడని కారణమున చెడిపోవురీతి పశువుల యాహారమును

